


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

**25 తత్వాల కలయిక ఈ స్థూల శరీరం:-**

➡ **ఆకాశ పంచకం:-** వీటిని అంతరేంద్రియాలు అంటారు.

ఆత్మ, మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం.

➡ **వాయు పంచకం:-** వీటిని ప్రాణేంద్రియాలు అంటారు.

ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము.

➡ **అగ్ని పంచకం :-** వీటిని జ్ఞానేంద్రియాలు అంటారు.

కన్ను, ముక్కు, చెవి, నాలుక, చర్మం.

➡ **ఉదక( నీరు) పంచకం :-** వీటిని తన్మాత్రలు అంటారు.

శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలు.

➡ **పృథ్వి పంచకం:-** వీటిని కర్మేంద్రియాలు అంటారు.

వాక్కు, పాణి, పాదము, గుదం, గుహ్యం.

ప్రకృతి పంచభూతాల కలయిక. దీనిలో రెండు భాగాలు కలవు. అవి సూక్ష్మ ప్రకృతి, స్థూల ప్రకృతి. ఒక సూక్ష్మ పంచభూతం మరియు మరో స్థూల పంచభూతం కలయిక వల్ల ఒక్కో **తత్వం** ఏర్పడును. (5*5=25)

**ఉదాహరణకు-** ఒక స్థూల ఆకాశ తత్వం, సూక్ష్మ వాయు తత్వం కలయిక వల్ల **మనస్సు**, ఒక స్థూల ఆకాశ తత్వం, సూక్ష్మ పృథ్వీ తత్వం కలయిక వల్ల **అహంకారం** ఏర్పడినవి.

ఈ విధంగా 25 తత్వాల కలయికే ఈ స్థూల శరీరం.